# ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్

## విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా కొత్త రాజరాజేశ్వరి పేట యువకుల కు కౌన్సిలింగ్ ఇచ్చిన అజిత్ సింగ్ నగర్ సీఐ శివాజి గారు.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్త రాజరాజేశ్వరి పేట యువకులతో అజిత్ సింగ్ నగర్ సీఐ శివాజి గారు మాట్లాడటం జరిగింది.

యువత చిన్న చిన్న సరదాల కోసం చెడు వ్యసనాలకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలియచేసారు.

గంజాయి వంటి మత్తుపదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యం పాడవుతుందని, ఆలోచనా శక్తి తగ్గిపోతుందని, సమాజ ఛిన్నాభిన్నం అవుతుందని సూచించారు.

మరియు ఇటువంటి చెడు వ్యసనాలకు బానిసలు అవ్వడం వల్ల పోలీస్ కేసులు నమోదు అవుతాయని తద్వారా భవిష్యత్తు అగమ్య గోచరం అవుతుందని హెచ్చరించారు.

తల్లిదండ్రులు పిల్లలు యొక్క కదలికలపై, స్నేహాలపై, అలవాట్లపై నిఘా ఉంచాలని ఏ విధమైన తేడా కనిపించినా కుటుంబ పక్షంగానే మందలించాలని, లేనియెడల కౌన్సిలింగ్ నిమిత్తం పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు.